Registered No. HSE/49. [Price : Rs.1.00 Paise

A. P. LEGISLATURE LIBRARY
9 JUL 2020
VELAGAPUDI

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 12] AMARAVATI, TUESDAY, 16th JUNE 2020.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 16th June, 2020.

## L. A. BILL No. 12 of 2020.

**A BILL TO AMEND THE ANDHRA PRADESH HIGHER EDUCATION REGULATORY AND MONITORING COMMISSION ACT, 2019.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy First Year of the Republic of India, as follows:-

1. (1) This Act may be called the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission (Amendment) Act, 2020. Short title and commencement

(2) It shall be deemed to have come into force on and from 1st November, 2019.

2. In the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission Act, 2019 (herein after referred to as a Principal Act), in the long title, for the words "MAINTAIN STANDARDS OF EDUCATION, REGULATION OF FEE, SERVICE CONDITIONS OF TEACHERS AND SAFEGUARD THE INTEREST OF STUDENTS", the words "REGULATE THE FEE, ENSURE STANDARDS OF ADMISSION, TEACHING, EXAMINATION,RESEARCH, REGULATE THE ASPECTS OF CONDUCT OF ENTRANCE TEST, AND SAFEGUARD THE INTERESTS OF STUDENTS, TEACHERS" shall be substituted.

Amendment of section 1.

3. In the Principal Act, in section 1, for sub-section (4) the following shall be substituted, namely,-

(4) It shall apply to all Higher Educational Institutions including Medical, Dental, Agriculture, Horticulture, Veterinary, Engineering, Pharmacy and Law Institutions in the State of Andhra Pradesh.

Amendment of section 2.

4. In the Principal Act, in section 2,-

(i) after clause (2), the following clause shall be inserted, namely,-

"(2A) Deemed to be a University" means a University declared and notified for the purpose under section 3 of University Grants Commission Act, 1956."

(ii) in clause (5) for the word "post", the word "beyond" shall be substituted and after the word, "awards" the words, " or leads to award" shall be inserted.

(iii) in clause (7) after the words, "prescribed by rules", before the words "made under this Act", the words "and regulations" shall be inserted.

(iv) after clause (10), the following new clause (10A) shall be inserted, namely, -

"(10A) "Rules" means the Rules made by the Government under section 23 of this Act;".

Amendment of section 4.

5. In the Principal Act, in section 4,-

(i) In sub-section (1),-

(a) in clause (e), after the words "Administrative Service", before the words "either working or retired;" the words "or equivalent cadres" shall be inserted.

(b) In clause (f), the words and expression ", who shall be full time or part time members of the Commission." shall be added at the end.

(ii) In sub-section (2), for the word "term", the word 'terms" shall be substituted and the words "The Secretary shall be a Member of the Commission." shall be added at the end.

(iii) in sub-section (3), after the words "five years", the words "or until he or she attains the age of 70 years, whichever is earlier." shall be omitted and the proviso there under shall also be omitted.

**6.** In the Principal Act, in section 5,- Amendment of section 5.

(i) in sub-section (2),-

(a) in the opening paragraph, after the word "Members", the words "other than Secretary of the Commission" shall be inserted and for the word "appointed", the word "selected" shall be substituted.

(b) in clause (b) the words and expression "or Central Universities," shall be omitted.

(ii) after sub-section (3), the following sub-section shall be substituted, namely, -

"(4) The salaries and allowances payable to, and other terms and conditions of the service of the Chairperson, Vice Chairperson and Members of the Commission, full time or part time, shall be such as may be prescribed from time to time by the Government.".

**7.** In the Principal Act, in section 7, for sub-section (3), the following shall be substituted namely, - Amendment of section 7.

"(3) No member shall be removed from office until that person has been given an opportunity of being heard.".

**8.** In the Principal Act, in section 8, in sub-section (1) after the words "subject to such", before the words "regulations as", the words "rules and" shall be inserted. Amendment of section 8.

**9.** In the Principal Act, in section 9, Amendment of section 9.

(i) for the opening paragraph, the following shall be substituted, namely, -

"The Commission shall, subject to section 9(A) of this Act, take all such steps, inter alia, as are necessary, for ensuring compliance with standards of higher education as prescribed by regulatory authorities, more specifically, as under-".

(ii) 'in clause (a) after the words "Regulatory Authorities of the" before the words "Central Government", the words and expression "State/" shall be inserted and after the words "teachers and infrastructure" the expression "," shall be omitted.

(iii) in clause (b) after the words " accordance with the rules", before the words " guidelines and procedures" the word and expression "regulations," shall be inserted.

(iv) in clause (c), the word "Private" shall be omitted.

(v) for clause (d), the following shall be substituted, namely,-

"(d) the Commission shall ensure that the service conditions of teachers working in Higher Educational Institutions are maintained in accordance with the guidelines of the Regulatory Authorities and take steps to protect their interests;".

(vi) for clause (h), the following shall be substituted, namely,-

"(h) the Commission shall ensure that all Higher Education Institutions comply with guidelines of information disclosure to monitor and evaluate their performance in compliance with the norms framed by Regulatory Authorities;".

(vii) clause (i) shall be omitted.

(viii) in clause (j), the word "Private" shall be omitted and after the words "stake holders" the expression "," shall be omitted.

Insertion of new section 9A.

**10.** In the Principal Act, after section 9, the following new section shall be inserted, namely,-

Limited powers of the Commission.

"9-A (1) In relation to the functioning of the Deemed to be University and Private University, the powers of the Commission shall be limited to ascertaining compliance with the applicable State laws, which are not in derogation of the Central laws regulating such Universities / Institutions namely, University Grants Commission Act, 1956, The Indian Medical Council Act, 1956, etc;

(2) In the event of a receipt of a complaint about a Deemed to be University or a Private University, by the Commission concerning non-compliance with norms of admission and fee prescribed by the central regulatory authority including University Grants Commission, it shall be competent for the Commission to verify and forward its recommendations to such regulatory authority.".

Amendment of section 10.

**11.** In the Principal Act, in section 10,-

(i) for sub-section (1) along with proviso the following shall be substituted, namely,-

"(1) The Commission may, for the contravention of any provision of this Act or the rules or regulations made thereunder, or directions issued by the Commission, and/or for non-compliance of any regulation of the regulatory authorities, impose an appropriate penalty on any Higher Educational Institution as prescribed under the rules.

Provided that no penalty shall be imposed unless the institution concerned is given an opportunity of being heard."

(ii) for sub-section (2), the following shall be substituted, namely,-

"(2) In addition to the levy of the penalty under Sub section (1) of section 10, for contravention of any provision of this Act, Rules and Regulations made thereunder or non-compliance of the standards laid down by the Regulatory Authorities, the Commission may advise /recommend to the appropriate regulatory authority and the concerned University for withdrawal/rejection of affiliation or recognition of such Higher Educational Institution.".

**12.** In the Principal Act, in section 11, in sub-section (5), the word "passed" shall be omitted and for the words "Education Institution", the words "Educational Institutions" shall be substituted. Amendment of section 11

**13.** In the Principal Act, in section 12, after sub-section (2), thefollowing sub-sections shall be added, namely,- Amendment of section 12.

"(3) The provisions of this Act shall have effect notwithstanding anything inconsistent therewith contained in any other State laws for the time being in force.

(4) The Commission shall have the power to review and determine the fee payable to the Higher Educational Institutions ordinarily for a period of three years and under special circumstances, for a period of one or two years as the case may be, for special reasons to be recorded in writing.

(5) It shall be competent for the Commission to review the fee determined, whether notified or not by the Government for any academic years/blocks, if the said determination is found to be based on data furnished by the Higher Educational Institutions comprising heads of expenditure which are found to be incorrect, unverified, or inadmissible for the purpose of determination of fee.

Provided that apart from modifying the said fee structure, it shall be competent for the Commission to initiate penal action in accordance with law.".

Amendment of section 16.

**14.** In the Principal Act, in section 16, in sub-section (3) after the words and expression "the State Government," before the words " the Government" the word "and" shall be inserted and after the words "the State Government" the expression "," shall be omitted.

Amendment of section 19.

**15.** In the Principal Act, in section 19, for the word "chairperson", the word "Chairperson" shall be substituted.

Amendment of section 20.

**16.** In the Principal Act, in section 20,

(i) for sub-section (1), the following shall be substituted, namely,-

"The State Government shall be empowered to seek a review of any of the decision of the Commission to revise or modify the order of the Commission, for reasons to be stated in writing, in public interest.

(ii) sub-section (2) shall be omitted.

Amendment of section 22.

**17.** In the Principal Act, in section 22, in sub-section (1) after the words "the Government", the words "to regulate the functioning of the Commission, which is not otherwise expressly provided for under the Rules." shall be added at the end.

***

**STATEMENT OF OBJECTIVE AND REASONS**

The aim of the Government is to provide Higher Education that is accessible, equitable, of high quality with accountability and make the education at affordable cost to all the students with utmost transparency so as to ensure sustainable economic development of the State. The Andhra Pradesh Higher Education Regulatory & Monitoring Commission Act, 2019 (Act No. 20 of 2019) has been enacted by the Legislature of the State of Andhra Pradesh with an objective to ensure that the standards of education, teaching, examination, research, qualification of teachers and infrastructure are maintained by the Higher Educational Institutions as per the guidelines issued by the Regulatory Authorities from time to time.

The Act came into force with effect from 19th August, 2019 vide G.O Ms.No.41 H.E(U.E)Dept,Dated: 19.8.2019.

During the functioning of the Commission, it has been observed that certain amendments to Act are required to be carried out in order to fully realize the objectives enshrined in the Act.

The amendments are necessitated in order to better achieve the objectives of the Legislation and to impart and provide for clear areas of operational jurisdiction of the Commission. Further, in relation to the exercise of powers for determination of the fee by the Commission and to remove the inconsistencies between statutory rules and regulations, as pointed out by the Hon'ble High Court in its orders dated:7-5-2020 in I.A No.1 of 2020 in WP No.8266 of 2020 and another order dated:22.5.2020 in IA.Nos.5 & 6 of 2020 in W.P No.8266 of 2020 to validate the exercise undertaken by the Commission in fixing the fee structure for the academic year 2019-20. The amendments seek to give retrospective effect from 1st of November, 2019 in public interest and in the interest of student community. The Hon'ble Supreme court has held that it is competent for the legislature to validate any Acts or decisions taken and annulled by the Hon'ble Courts by removing the basis of the said judgement by the Hon'ble Courts even by retrospective validation and in appropriate cases with retrospective effect in public interest.

The Academic year 2020-21 is fast approaching and the Commission has to be appropriately empowered in the larger public interest. Most of the amendments are clarificatoiy and declaratory to precisely carve out the areas of functioning of the Commission. There is an urgent need to retrospectively validate the process of fee fixation undertaken by the Commission to protect public money from being disbursed to colleges which are found undeserving to be fixed such fee by the earlier AFRC.

The Commission has already notified the process of fee fixation for 2020-21 and most of the Higher Educational Institutions have submitted the proposals to the Commission and the fee for the next block period is to be notified shortly in the interest of students and public. The urgency needing immediate action and the situation of such necessity to take immediate action to provide for a suitable legislative framework for the Commission.

The Bill seeks to give effect to the above decisions.

**Dr.AUDIMULAPU SURESH,**
MINISTER FOR EDUCATION.

**MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION**

Clauses 6, 9, 10 and 11 of the Bill authorize the Government and regulatory authorities to issue notifications and to make rules in respect of matters specified therein and generally to carry out the purposes of the Act.

The above provisions of the Bill regarding Delegated Legislation are thus of a normal type and are mainly intended to cover matters of procedure.

**Dr.AUDIMULAPU SURESH**,
MINISTER FOR EDUCATION.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

The Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission (Amendment) Bill, 2020, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**Dr.AUDIMULAPU SURESH ,**
MINISTER FOR EDUCATION

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2020, జూన్ 16వ తేదీన ప్రవేశపెట్టబడినది.

### 2020లోని 12వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషను చట్టము, 2019ని ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బైఒకటవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది :-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1\. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషను (సవరణ) చట్టము, 2020 అని పేర్కొనవచ్చును.

(2) ఇది 2019 నవంబరు, 1వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

దీర్ఘ నామమునకు సవరణ. 2019లోని 20వ చట్టము.

2\. (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషను చట్టము, 2019 యొక్క దీర్ఘనామములో "విద్యా ప్రమాణములను కాపాడుటకు, అధ్యాపకుల సర్వీసు నిబంధనలు మరియు ఫీజులను క్రమబద్ధము చేయుటకు, విద్యార్థుల ప్రయోజనాల సంరక్షణ" అను పదములకు బదులుగా "ఫీజును క్రమబద్ధము చేయుటకు, ప్రవేశము, బోధన, పరీక్షలు, పరిశోధనల యొక్క ప్రమాణములను కట్టుదిట్టము చేయుటకు, ప్రవేశపరీక్షల నిర్వహణకైన విషయములను క్రమబద్ధము చేయుటకు మరియు విద్యార్థుల, అధ్యాపకుల యొక్క హితమును సంరక్షించుటకు" అను పదములను ఉంచవలెను.

1వ పరిచ్ఛేదమునకు సవరణ.

3\. ప్రధాన చట్టము యొక్క 1వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (4)కు బదులుగా ఈ క్రింది దానిని వుంచవలెను, అదేదనగా,-

(4) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని వైద్య, దంత, వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్థన ఇంజనీరింగు, ఫార్మసీ మరియు న్యాయ సంస్థలతోపాటు అన్ని ఉన్నత విద్యా సంస్థలకు అది వర్తించవలెను.

2వ పరిచ్ఛేదమునకు సవరణ.

4\. ప్రధాన చట్టము యొక్క 2వ పరిచ్ఛేదములోని,-

(i) ఖండము (2) తరువాత ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా,-

"(2ఏ) 'విశ్వవిద్యాలయముగా భావించబడు' అనగా విశ్వవిద్యాలయ గ్రాంట్ల కమీషను చట్టము, 1956 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింది ప్రయోజనము నిమిత్తము రూఢి ప్రకటన చేయబడి మరియు అధిసూచించబడిన విశ్వవిద్యాలయము అని అర్థము.".

(ii) ఖండము (5)లో "పోస్టు" అను పదమునకు బదులుగా "పైబడి" అను పదమును ఉంచవలెను మరియు "అవార్డులు" అను పదము తరువాత "లేదా అవార్డుకు దారితీయు" అను పదములను చొప్పించవలెను.

(iii) ఖండము (7)లోని "నియమములచే విహితపరచబడిన" అను పదముల తరువాతను "ఈ చట్టము క్రింద చేయబడిన" అను పదములకు ముందును "మరియు వినియమములు" అను పదములను చొప్పించవలెను.

(iv) ఖండము (10) తరువాత, ఈ క్రింది కొత్త ఖండము (10ఏ)ను చొప్పించవలెను, అదేదనగా,-

"(10ఏ) "నియమములు" అనగా ఈ చట్టము యొక్క 23వ పరిచ్ఛేదము క్రింద ప్రభుత్వముచే చేయబడిన నియమములు అని అర్థము;".

4వ పరిచ్ఛేదమునకు సవరణ.

5. ప్రధాన చట్టము యొక్క 4వ పరిచ్ఛేదములోని,-

(i) ఉప-పరిచ్ఛేదము (1)లో,-

(ఎ) ఖండము (ఇ)లో గల "పరిపాలనపరమైన సేవ" అను పదముల తరువాతను "పనిచేయుచున్న లేదా పదవీ విరమణ చేసిన" అను పదములకు ముందు "లేదా తత్సమానమైన కేడర్లు" అను పదములను చొప్పించవలెను.

(బి) "కమీషన్ యొక్క పూర్తికాలిక లేదా అంశకాలిక సభ్యులైన" అను పదములు మరియు పదబంధమును ఖండము (ఎఫ్)లో చివర చేర్చవలెను.

(ii) ఉప-పరిచ్ఛేదము (2)లోని "టర్ము" అను పదమునకు బదులుగా "టర్ములు" అను పదమును వుంచవలెను, మరియు "కార్యదర్శి కమీషన్ యొక్క సభ్యుడుగా ఉండవలెను అను పదములను" చివర చేర్చవలెను.

(iii) ఉప-పరిచ్ఛేదము (3)లోని "ఐదు సంవత్సరములు" అను పదముల తరువాత "లేదా అతను లేదా ఆమె 70 సంవత్సరముల వయస్సు వచ్చునంతవరకు, ఏదిముందు అయితే అంతవరకు" అను పదములను వదిలివేయవలెను, మరియు అందుగల వినాయింపును కూడా వదిలివేయవలెను.

5వ పరిచ్ఛేదమునకు సవరణ.

6. ప్రధాన చట్టము యొక్క 5వ పరిచ్ఛేదములో,-

(i) ఉప-పరిచ్ఛేదము (2)లో,-

(ఎ) ప్రారంభ పేరాగ్రాపులోని "సభ్యులు" అను పదము తరువాత "కమీషను యొక్క కార్యదర్శికాని" అను పదములను చొప్పించవలెను, మరియు "నియమించబడుదురు" అను పదమునకు బదులు "ఎంపిక చేయబడుదురు" అను పదమును ఉంచవలెను.

(బి) ఖండము (బి)లోని "లేదా కేంద్రీయ విశ్వవిద్యాలయములు" అను పదములను వదిలివేయవలెను.

(ii) ఉప-పరిచ్ఛేదము (3) తరువాత, ఈ క్రింది ఉప-పరిచ్ఛేదమును ఉంచవలెను, అదేదనగా,-

"(4) కమీషను యొక్క ఛైర్‌పర్సన్, వైస్-ఛైర్‌పర్సన్ మరియు పూర్తికాలిక లేదా అంశకాలిక సభ్యులకు చెల్లించదగు వేతనములు మరియు భత్యములు మరియు వారి సేవా షరతులు మరియు నిబంధనలు, ఆయా సమయములందు ప్రభుత్వముచే విహితపరచబడునట్టి విధముగా ఉండవలెను.".

7. ప్రధాన చట్టము యొక్క 7వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,– 7వ పరిచ్ఛేదమునకు సవరణ.

"(3) ఆ వ్యక్తికి విన్నవించుకొనుటకు అవకాశము ఇచ్చిననే తప్ప, ఏ సభ్యుని పదవి నుండి తొలగించరాదు.".

8. ప్రధాన చట్టము యొక్క 8వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో "వాటికి లోబడి" అను పదముల తరువాతను "వినియమములు" అను పదములకు ముందును "నియమములు మరియు" అను పదములను ఉంచవలెను. 8వ పరిచ్ఛేదమునకు సవరణ.

9. ప్రధాన చట్టము యొక్క, 9వ పరిచ్ఛేదములోని,– 9వ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) ప్రారంభ పేరాగ్రాపులో ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,–

"ఈ చట్టపు 9(ఏ) పరిచ్ఛేదమునకు లోబడి, కమీషను ఇతర విషయములతోపాటు, క్రమబద్ధీకరణ ప్రాధికారులచే ఈ క్రింది మరింత నిర్దిష్టముగా విహితపరచబడినట్లుగా ఉన్నత విద్యాప్రమాణములతో వృద్ధిచెందేందుకు అవసరమైన విధముగా కమీషను అన్ని చర్యలను చేపట్టవలెను."

(ii) ఖండము (ఎ)లోని "యొక్క ప్రాధికార సంస్థలు" అను పదముల తరువాత "కేంద్ర ప్రభుత్వము" అను పదముల ముందు "రాష్ట్ర/"అను పదములు మరియు పదబంధమును చొప్పించవలెను మరియు "అధ్యాపకులు మరియు మౌలిక సదుపాయాలు", అను పదముల తరువాత "," అను పదబంధమును వదలి వేయవలెను.

(iii) ఖండము (బి)లోని "నియమములను అనుసరించి" అను పదముల తరువాతను "మార్గదర్శకములు మరియు కార్యవిధానములను" అను పదములకు ముందు "వినియమములు" అను పదము మరియు పదబంధమును చొప్పించవలెను.

(iv) ఖండము (సి)లోని "ప్రైవేటు" అను పదమును వదిలివేయవలెను.

(v) ఖండము (డి)కి బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,–

"(డి) కమీషను క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థలు మార్గదర్శకములను అనుసరించి, ఉన్నత విద్యా సంస్థలలో పనిచేసే అధ్యాపకుల సేవా షరతులు మరియు వారి హితములను పరిరక్షించేందుకు శ్రద్ధ వహించవలెను;".

(vi) ఖండము (హెచ్)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,–

"(హెచ్) కమీషను, క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థలచే రూపొందించబడిన ప్రమాణములను పాటిస్తూ అన్ని విద్యా సంస్థల పర్యవేక్షణ మరియు మూల్య నిర్ధారణకు వెల్లడించబడిన సమాచారపు మార్గదర్శకములను పాటించునట్లు శ్రద్ధవహించవలెను;".

(vii) ఖండము (ఐ)ను వదిలివేయవలెను.

(viii) ఖండము (జె)లోని "ప్రైవేటు" అను పదమును వదిలివేయవలెను మరియు "స్టేక్ హోల్డర్స్", అను పదముల తరువాత "," అను పదబంధమును వదలివేయవలెను.

9ఏ అను కొత్త పరిచ్ఛేదమును చొప్పించుట.

10. ప్రధాన చట్టము యొక్క 9వ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది కొత్త పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా,-

కమీషను యొక్క పరిమిత అధికారములు.

"9ఏ. (1) భావించబడు విశ్వవిద్యాలయము మరియు ప్రైవేటు విశ్వవిద్యాలయము యొక్క పనితీరునకు సంబంధించి, కమీషను యొక్క అధికారములు విశ్వవిద్యాలయ గ్రాంట్ల కమీషను చట్టము, 1956, భారత వైద్య కౌన్సిలు చట్టము, 1956 మొదలైనట్టి విశ్వవిద్యాలయములు/సంస్థలను క్రమబద్ధముచేసే కేంద్ర శాసనములు న్యూనతపరచేవిగా కాకుండా వాటికి అదనముగా రాష్ట్ర శాసనముల వర్తింపును పాటింపును నిర్ధారించేందుకు పరిమితముగావలెను;

(2) విశ్వవిద్యాలయ గ్రాంట్ల కమీషనుతోపాటు, కేంద్రీయ క్రమబద్ధీకరణ ప్రాధికారిచే విహితపరచబడు ప్రదేశము మరియు ఫీజు యొక్క ప్రమాణములను పాటించని విశ్వవిద్యాలయముగా భావించబడు లేదా ప్రైవేటు విశ్వవిద్యాలయమును గురించిన ఫిర్యాదును స్వీకరించిన సందర్భములో, కమీషను సరిచూచి, తన సిఫారసులను అట్టి క్రమబద్ధీకరణ ప్రాధికారికి అందజేయవలెను.".

10వ పరిచ్ఛేదమునకు సవరణ.

11. ప్రధాన చట్టము యొక్క 10వ పరిచ్ఛేదములోని,-

(i) వినాయింపుతోపాటు ఉప-పరిచ్ఛేదము (1)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(1) ఈ చట్టపు ఏవేని నిబంధనలు లేదా అందుచేయబడిన నియమములు లేదా వినియమములను లేదా, కమీషనుచే జారీచేయబడిన ఆదేశములను, మరియు/లేదా క్రమబద్ధీకరణ ప్రాధికారుల యొక్క ఏవేని వినియమములను పాటించని ఏవేని ఉన్నత విద్యా సంస్థలపై, నియమముల క్రింద విహితపరచబడునట్లుగా సముచితమైన పెనాల్టీని కమీషను విధించవచ్చును:

అయితే, సంబంధిత సంస్థకు విన్నవించుకొనుటకు అవకాశము నిచ్చిననే తప్ప, ఎట్టి పెనాల్టీని విధించరాదు.

(ii) ఉప-పరిచ్ఛేదము (2)కు బదులు, ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(2) క్రమబద్ధీకరణ సంస్థలచే నిబంధించబడిన ప్రమాణములను 10వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద పెనాల్టీ విధింపునకు అదనంగా, ఈ చట్టపు ఏవేని నిబంధనలు, అందుచేయబడిన నియమములు మరియు వినియమముల ఉల్లంఘనకు లేదా క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థలచే విధించబడిన ప్రమాణములను పాటించనందుకు, కమీషను అట్టి ఉన్నత విద్యా సంస్థ యొక్క అనుబంధము లేదా గుర్తింపును ఉపసంహరించేందుకు/తిరస్కరించేందుకు సముచిత ప్రాధికారికి మరియు సంబంధిత విశ్వవిద్యాలయమునకు సలహా/ సిఫారసు చేయవచ్చును.".

12. ప్రధాన చట్టము యొక్క 11వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (5)లోని "జారీచేసిన" అను పదమును వదిలివేయవలెను మరియు "విద్యా సంస్థ" అను పదములకు బదులుగా "విద్యా సంస్థలు" అను పదములను ఉంచవలెను. 11వ పరిచ్ఛేదమునకు సవరణ.

13. ప్రధాన చట్టము యొక్క 12వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) తరువాత, ఈ క్రింది ఉప-పరిచ్ఛేదములను చేర్చవలెను, అవేవనగా,- 12వ పరిచ్ఛేదమునకు సవరణ.

"(3) తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర రాష్ట్ర శాసనములలో అసంగతముగా ఏమి ఉన్నప్పటికిని ఈ చట్టపు నిబంధనలు అమలు కలిగి ఉండవలెను.

(4) సాధారణముగా మూడు సంవత్సరముల కాలావధికి మరియు ప్రత్యేక సందర్భములలో, వ్రాతపూర్వకముగా రికార్డు చేయదగు ప్రత్యేక కారణముల నిమిత్తము ఒకటి లేదా రెండు సంవత్సరముల కాలావధికి, ఉన్నత విద్యా సంస్థలకు చెల్లించదగు ఫీజును పునరీక్షించుటకు మరియు నిర్ధారించుటకు కమీషను అధికారము కలిగి ఉండవలెను.

(5) ఫీజు నిర్ధారణకు సరైనదికాదని, సరిచూడబడలేదని లేదా అనుమతించబడదగనిదని కనుగొనబడిన వ్యయ ఖాతాలతో కూడిన ఉన్నత విద్యా సంస్థలచే సమర్పించబడిన డేటా ఉన్నదని కనుగొనబడినయెడల ఏదేని విద్యా విషయిక సంవత్సరములు/ బ్లాకుల కొరకు ప్రభుత్వముచే అధిసూచించబడినను, లేకున్నను, నిర్ధారించబడిన ఫీజును పునరీక్షించుటకు కమీషను సమర్థతను కలిగి ఉండవలెను:

అయితే, సదరు ఫీజు రూపకల్పనను మార్పుచేయడంతో పాటు శాసనమును అనుసరించి శిక్షకు సంబంధించిన చర్యను ప్రారంభించుటకు కమీషను సమర్థత కలిగి ఉండవలెను.".

14. ప్రధాన చట్టము యొక్క 16వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3)లోని "రాష్ట్ర ప్రభుత్వము" అను పదములు మరియు పదబంధము తరువాత "ప్రభుత్వము" అను పదములకు ముందు "మరియు" అను పదమును చొప్పించవలెను మరియు "రాష్ట్ర ప్రభుత్వము" అను పదముల తరువాత "," అను పదబంధమును వదిలివేయవలెను. 16వ పరిచ్ఛేదమునకు సవరణ.

15. ప్రధాన చట్టము యొక్క 19వ పరిచ్ఛేదములోని "ఛైర్‌పర్సన్" అను పదమునకు బదులు "ఛైర్‌పర్సన్" అను పదమును ఉంచవలెను. 19వ పరిచ్ఛేదమునకు సవరణ.

16. ప్రధాన చట్టము యొక్క 20వ పరిచ్ఛేదములో,- 20వ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) ఉప-పరిచ్ఛేదము (1)కి బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"ప్రజాహితము దృష్ట్యా వ్రాతపూర్వకముగా తెలియజేయదగు కారణాలపై కమీషను యొక్క ఉత్తరువును సవరించుటకు లేదా మార్పు చేయుటకైన కమీషను యొక్క ఏదేని నిర్ణయమును పునరీక్షించవలసినదని కోరుటకు ప్రభుత్వమునకు సమర్థత ఉండవలెను.".

(ii) ఉప-పరిచ్ఛేదము (2)ను వదిలివేయవలెను.

17. ప్రధాన చట్టము యొక్క 22వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోని "ప్రభుత్వము" అను పదముల తరువాత "నియమముల క్రింద ఇతర విధంగా స్పష్టంగా నిబంధించబడని కమీషను యొక్క పనితీరును క్రమబద్ధము చేయుట" అను పదములను చివర చేర్చవలెను. 22వ పరిచ్ఛేదమునకు సవరణ.

## ఉద్దేశాలు-కారణాలు

జవాబుదారీతనముతో కూడిన ఉన్నత విద్యను, సులభమైన, న్యాయోచితమైన మరియు ఉన్నతమైన నాణ్యతగల విద్యను సమకూర్చడమే ప్రభుత్వ లక్ష్యము మరియు అత్యంత పారదర్శకతతో కూడినట్టియు విద్యార్థులందరికి అందుబాటు వ్యయముతో విద్యను అందజేయడమే ప్రభుత్వ ధ్యేయము. తద్వారా రాష్ట్రము త్వరితగతిన ఆర్థికాభివృద్ధి చెందడానికి మార్గము సుగమముకాగలదు. ఉన్నత విద్యా సంస్థలు, క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థలు ఆయా సమయములందు జారీచేసిన మార్గదర్శకముల ననుసరించి, విద్యా, బోధన, పరీక్ష, పరిశోధన, అధ్యాపకుల అర్హత మరియు మౌలిక సదుపాయములతో ప్రామాణికంగా నిర్వహించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషను చట్టము, 2019 (2019లోని 20వ చట్టము)ను చేయడం జరిగింది. సదరు చట్టము 19-8-2019 తేదీగల జి.ఓ.ఎమ్ఎస్.నెం.41 హెచ్.ఇ.(యు.ఇ) ద్వారా 2019 ఆగస్టు, 19వ తేదీనుండి అమలులోనికి వచ్చింది.

చట్టములో ప్రతిష్టించబడిన వాటి పూర్తి లక్ష్యసాధనకు గాను కొన్ని సవరణలు చేయడం అవసరమని, కమీషను తన కర్తవ్య నిర్వహణలో గమనించడం జరిగింది.

శాసనమును మరింత మెరుగైన లక్ష్యసాధనకు మరియు కమీషను యొక్క నిర్వహణ పరిధిలోని ప్రాంతములను స్పష్టంగా గుర్తించేందుకు సదరు సవరణలు అవసరమవుతాయి. అంతేకాక కమీషను ఫీజు నిర్ధారణలో తన అధికారముల వినియోగముకు సంబంధించియు మరియు శాసనపరమైన నియమములు మరియు వినియమముల మధ్య ఉండే అసంగతములను నివారించి, 2020లోని రిట్‌పిటిషను నెం.8266లోని ఐ.ఏ.నెం.1లో 7-5-2020 తేదీగల తన ఉత్తరువులలోను మరియు 2020 లోని రిట్ పిటిషను నెం.8266లోని ఐ.ఏ. నెంబర్లు 5 మరియు 6లలో 22-5-2020 తేదీగల మరొక ఉత్తరువులోను గౌరవ ఉన్నత న్యాయస్థానము పేర్కొనినట్లు 2019-20 విద్యా సంవత్సరమునకు ఫీజు ప్రమాణమును నిర్ధారించడంలో కమీషన్ చేపట్టిన కసరత్తుకు శాసన మాన్యతను కలిగించుటకు వీలయింది. ప్రజాహితము మరియు విద్యార్థుల హితము దృష్ట్యా సదరు సవరణలకు గతకాలిక ప్రభావముతో అనగా 2019 నవంబరు, 1వ తేదీ నుండియు అమలు ప్రభావము కలిగించడమయింది. గౌరవనీయ న్యాయస్థానముల ద్వారా వెలువరించబడిన సదరు తీర్పు ఆధారమును తొలగించడం ద్వారా ఏవేని చట్టముల శాసన మాన్యత లేదా తీసుకొనబడిన నిర్ణయములు మరియు గౌరవ న్యాయస్థానములచే చేయబడినట్టి రద్దు, ప్రజాహితము దృష్ట్యా, గతకాలిక శాసనమాన్యత మరియు సముచితమైన కేసులలో గతకాలిక ప్రభావమునకు కూడా శాసనమండలి సమర్థతను కలిగివుంటుందని గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానము అభిప్రాయపడింది.

2020-21 విద్యా సంవత్సరము వేగముగా సమీపిస్తున్నందున కమీషను మరింత ఎక్కువ ప్రజాహితము దృష్ట్యా సముచితమైన రీతిలో సాధికారతను సంతరించుకొనవలసిన అవసరమున్నది. సవరణలు చాలా వరకు స్పష్టముగాను మరియు రూఢిగాను కమీషను యొక్క నిర్వహణ ప్రాంతములను స్పష్టీకరిస్తున్నాయి. ఇదివరకటి ఏఎఫ్ఆర్‌సిచే స్థిరీకరించబడినట్టి ఫీజు, అయోగ్యమైనట్టి కళాశాలలకు పంపిణీ చేయబడుచున్న ప్రజాధనమును పరిరక్షించేందుకు కమీషనుచే చేపట్టబడిన ఫీజు స్థిరీకరణ ప్రక్రియ గతకాలిక ప్రభావముతో శాసనమాన్యతను కలిగించవలసిన అవసరము ఎంతో ఉన్నది.

2020-21 సంవత్సరానికి ఫీజు స్థిరీకరణ ప్రక్రియను కమీషను ఇప్పటికే అధిసూచించడం జరిగింది మరియు అత్యధిక ఉన్నత విద్యా సంస్థలు తమ ప్రతిపాదనలను కమీషనుకు సమర్పించాయి. విద్యార్థుల మరియు ప్రజాహితము దృష్ట్యా తరువాతి బ్లాకు కాలావధికి ఫీజును త్వరలో అధిసూచించబడగలదు. అత్యవసరమైన సత్వర చర్య మరియు తగిన శాసనపరమైన ఫ్రేమ్‌వర్కును కమీషనుకు సమకూర్చుటకు వెంటనే చర్యతీసుకొనవలసిన అవసరమైన పరిస్థితి ఉన్నది.

ఈ బిల్లుపై నిర్ణయములను అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

డా. ఆదిమూలపు సురేష్
విద్యాశాఖ మంత్రి

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 6, 9, 10 మరియు 11 అందులో నిర్దిష్టపరచిన విషయముల కొరకు అధిసూచనలు జారీచేయుటకు ఈ చట్టము యొక్క ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వము మరియు ప్రాధికార సంస్థలకు ప్రాధికారమిచ్చుచున్నవి.

ప్రదత్త శాసన నిర్మాణమునకు సంబంధించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినవి.

డా. ఆదిమూలపు సురేష్
విద్యాశాఖ మంత్రి

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషను (సవరణ) బిల్లు, 2020 ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

డా. ఆదిమూలపు సురేష్
విద్యాశాఖ మంత్రి

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.